# మగాళ్లు రాళ్లా శిలలున్నా

● కె. వి. సూర్యనారాయణ ●

'తొమ్మిది కాకుండా వంట్లవాలి' ఎల్లాగ చచ్చిపోను నాకు భగవంతుడేం నాలుగు కాళ్లు ఎనిమిది చేతులూ యివ్వలేదు. ఇటు పాలవాళ్లు పెరుగువాళ్లు ఇంట్లో 'వంటయిందా, వం...' అని మీద పడతల్లు అని ఆమె రుస

కార్యవాదులం కాని ఖడ్గవాదులం

మగడు నిశ్శబ్దత వహించాడు

చంటోడు ఏడుపు, అవతల దాసీదాని గొడవ. ఈ చాకిరీ చెయ్యలేనండి అంటూనే కాఫీ గ్లాసు చేతికిచ్చింది భార్య. మాట్లాడకుండానే మగడు తాగేశాడు, ఆడదాని కష్టంతో తనకేమీ సంబంధం లేనట్టు.

★

పొయ్యి రాజేస్తూ తడిపేళ్లు చచ్చినా మండవు నా ఏడుపే కాని వినిపించుకునేదుండా ఏడుస్తున్నానా!

మగడు మౌనముద్ర పూనాడు.

ఈ జీవితం ఇల్లా అఘోరించవలసిందే నీళ్ళు కాగాయి రండి, ఏమేవ్ ఎడపిల్లా! చంటిపిల్లను పూపు ఏడుస్తోంది. నాన్నగారికి ఏడుపు వింటే చిరాకు వేస్తుంది.

మగడు స్నానంచేసాడు.

★

వీధిలో కూరలవాడి కేక పలికే దిక్కులేదు. అన్నిటికి నేను చేసుకున్నాక చెయ్యక తప్పుతుందా? అంటే నా నోరు కంపడుతుంది కాని అలా మీనమేషాలు లెక్కపెట్టతో కూర్చోక పోతే కాస్త కూరలు బేరం చెయ్యకూడదూ.

..........

★

కచేరీలో నౌకర్లమీద అధికారం నామీద కూడా చేస్తే ఎల్లాగండి. మీ హోదా నామీదేనా? అణుగు, మిణుకు అని చెప్పరేం ప్రారబ్ధం.

మాట్లాడకుండా మగడు మడిబట్ట కట్టుకున్నాడు.

★

కూర బాగా వుందాండి? పులుసులో చింతపండు సరిపోయిందా? పచ్చడిలో కారం ఎల్లా వుందండి? దిక్కుమాలినదాన్ని చూశారా! పప్పులో ఉప్పు మరిచిపోయా?

..........

* ఆనందవాణి


అన్ని హవాలకు, అన్ని సమయాలకు
దగ్గులకు మరియు
పడిశెములకు
SIROLIN
ROCHE
For COUGHS COLDS
సిరొలిన్ 'రోచ్'ని నమ్మండి
ప్రపంచములలో అన్ని జాగలలో వాడుదురు

ఇల్లా మాట్లాడకుండా నన్ను చంపేసే ఎల్లాగండి. పని తెలక కాస్త కొరకొరలాడితేను.

.........

మీ దగ్గిర 'అ' అంటె అపరాధం, 'ఉ' అంటె ఉపరాధం. కావలసినంత కోపం. ఇదిగో చూడండి. వచ్చేటప్పుడు చిట్టిగాడికి బూట్లు తెండి

.........

నెయ్యి వెయ్యనీయండి అబ్బా! అంతకోపమయితే ఎల్లాగండి. మాట్లాడకపోతే నా మీద ఒట్టే.

... .....

అంతేనా మాట్లాడరూ? మగాళ్లు రాళ్లు, శిలలున్ను కటిక మనస్సు నేనూ మాట్లాడను మీ దారి మీరు చూసుకోండి నా దారి నేనూ చూసుకుంటూ, ఇల్లాంటి మనుష్యులతో వేగలేను ఏ నుయ్యో గొయ్యో చూసుకుంటాను.

.........

దగ్గుకూడా వస్తోంది. పాలు పోసుకోండి మజ్జిగ వద్దు.

.........

★

బట్టలు వేసుకొని మగాడు సిగరెట్టు కాలుస్తున్నాడు. భార్య పాపం బుట్టలో పడ్డ ఎలకలాగ వంటిల్లు సవరిస్తోంది, అన్నం మానేద్దామని. కోపం వచ్చిందేమో, భర్త కుర్చీలో కూర్చుని గ్రహస్థితిని గూర్చి తలపోస్తున్నాడు. భార్య పెట్టెలు సర్దుతోన్నట్టు గొడవ.

'ఇదుగో రెండు తామలపాకులు తే' అన్నాడు ఆ మొగుడు. తామలపాకులకు సున్నంరాసి వక్కపొడి తెచ్చి నిమిషంలో చేతిలో పోసింది నవ్వు ముఖంతో. ఆ మాట్లాడిన మాటకే ఆమె ముఖము చేటంత ఐంది

'అల్లా కోపగిస్తే ఎల్లాగండి' నే వెళ్ళిపోదాం అనుకొన్నానువుండి! దానికేంగాని వచ్చేటప్పుడు అప్పిగాడిచేత పూలు పంపించండి. మీరు ఓ డబ్బా పౌడరు తెచ్చుకోండి. నా సంగతెల్లా వున్నా పెద్దపిల్లకి ఓ చీర పట్టుకురండి.'

ఇంకా ఏవో చెపుతోనే వుంది. భర్త నవ్వుకుంటూ నడుస్తు వెళ్తున్నాడు.

విద్యార్థులు, విద్యార్థినులు:

# కలిసి పనిచేయాలి

"సురాజ్"

1-2-48 తేదీ ఆనందవాణి సంచికలో "విద్యార్థులకు సిగ్గుచేటు" అనే శీర్షికగల వ్యాసాన్ని—దాన్ని విమర్శిస్తూ 29-2-48 వ తేదీన మరల ఆనందవాణిలో "ఫిఫ్తుకాలమిస్టులు విద్యార్థినులు కారా?" అనే శీర్షికగల వ్యాసాల్ని చదివాక విద్యార్థి లోకంలోని యీ యిరుపక్షాలమధ్య సంఘర్షణ ఆటంయుద్ధంలా మారుతుందేమో అన్నంత భయం కలిగింది.

విద్యార్థుల బావికి అంతరాయం కలిగించేది విద్యార్థినులని ఒకరూ—విద్యార్థినులే, మా అభ్యుదయ నిరోధకులని విద్యార్థులూ యిలా ఒకరితో మరొకరు వివాదలు పెంచుకోవడం సమంజసంగా లేదు

అసలు విద్యార్థి, అస్థిరుడూ—పురోగామి—ఇక విద్యార్థిని అతణ్ణిచూసి ఏమన్నా చిలిపిచేష్ట చేసిందంటే అబ్బాయి చదువుకు స్వస్తే

చిలిపిచేష్ట చేసిన విద్యార్థినిది తప్పే. మరి అతడెందుకు పాడై పోవాలి? ఆమాత్రం నిగ్రహం లేని అతని చదువు తగలెయ్యనా.

విద్యార్థుల ఆకతాయి చర్యలవల్ల చాలామంది విద్యార్థినులు చదువుకోడానికి- అసలు- ఆడపిల్లల్ని స్కూళ్ళల్లో జేర్పించడానికి వారి తల్లితండ్రులు జంకుతున్నారు

ఏదెలా వున్నా ప్రస్తుతం విద్యార్థులదే పైచేయి అనడం నిర్వివాదం. అందుకు ప్రత్యక్ష ప్రమాణంగా -2-48 న ఆనందవాణిలో విద్యార్థులను విమర్శిస్తూ వ్రాసిన వ్యాసానికి ప్రతి విమర్శతో 29-2-48 తారీకున ఆనందవాణిలో యిద్దరు వ్రాశారు

దేశం ముందుకు పోతూంది విద్యార్థి విద్యార్థినులు కలిసి పనిచేయాల్సిన తరుణం వచ్చింది. ఒకళ్లను మరొకళ్ళు విమర్శించుకోవడం ఏమాత్ర భావ్యంకాదు-మంచిది కాదుకూడా

కనుక యికనైనా వివాదలు మాని యిద్దరూ సామరస్యంతో కలిసి పనిజేస్తే బాగుంటుందని నా సలహా.